## ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసం కేసులో ఐదుగురి అరెస్టు



సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ

బాన్సువాడ, సెప్టెంబర్ 3: ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి, కాపర్ కాయిల్స్‌ను చోరీ చేసిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ తెలిపారు. బాన్సువాడలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లోని ఎనిమిది పోలీసుస్టేషన్ల పరిధిలో 59 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి, సుమారు ఆరు క్వింటాళ్ల రాగి తీగలను చోరీ చేసిన నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రాగితీగ విలువ రూ. 6 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ సోమవారం నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నిందితులు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. విచారణలో చోరీ చేసినట్లు ఒప్పుకున్నారని చెప్పారు. మెదక్ జిల్లా అల్లాదుర్గాం మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన ఉబిడి లింగమయ్య అలియాస్ నాని, చిత్తారి రమేశ్, తురపాటి ఏసు, దాసరి రాజు, తురపాటి అంబయ్యను అదుపులోకి తీసుకోగా.. మరో ఇద్దరు నిందితుల్లో ఒకరైన పాపయ్య హత్య కేసులో జైలులో ఉండగా.. మరో నిందితుడు పోచయ్య పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ గౌడ్, నిజాంసాగర్ ఎస్సై సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సతీశ్, కానిస్టేబుళ్లు వసీ, శ్యామ్, రఘు, సంగమేశ్వర్, రాజు, బాలాజీని ఎస్పీ సింధూశర్మ అభినందించినట్లు తెలిపారు.

## నాగన్నబావిని త్వరలో ప్రారంభిస్తాం

- రెయిన్‌వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ కల్పనా రమేశ్



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రెయిన్‌వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ కల్పనారమేశ్

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 3 : లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న బావిని త్వరలో ప్రారంభించనున్నట్లు రెయిన్‌వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ కల్పనారమేశ్ తెలిపారు. మండల కేంద్రంలోని పురాతన కట్టడమైన నాగన్నబావి వద్ద చేపడుతున్న అభివృద్ధి పనులను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈనెల మూడో వారంలో నాగన్న బావిని ప్రారంభిస్తామని, నాగన్నబావిని ప్రారంభించడం ద్వారా లింగంపేట్ పర్యాటక కేంద్రంగా మారుతుందని అన్నారు. బావి పరిసరాల్లో చేపడుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆమె సూచించారు. ఆమె వెంట డీఎల్పీవో సురేందర్, ఎంపీడీవో నరేశ్ తదితరులు ఉన్నారు.


BOX OFFICE SHIVATHANDAVAME నేడే చూడండి




సుదర్శన్ 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30




MYTHRI THEATRES విమల్ 70 ఎంఎం ఏ/సి - బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

వినాయక చవితి శుభాకాంక్షలతో...
సెప్టెంబర్ 7న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్నూలఘాట్
రాజధాని డీలక్స్ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్
మల్లికార్జున 70 ఎంఎం ఏ/సి - కూకట్‌పల్లి

వినాయక చవితి శుభాకాంక్షలతో...
సెప్టెంబర్ 6న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

నేడే చూడండి




దేవి 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND




సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

MYTHRI MOVIE DISTRIBUTORS LLP